“ఎవరైతే అజాన్ (నమాజు కొరకు ఇవ్వబడే పిలుపు) విన్న తరువాత ఈ పలుకులు “అల్లాహుమ్మ, రబ్బహాదిహిద్ద’వతిత్తామ్మహ్, వస్సలాతిల్ ఖాఇమహ్, ఆతి ముహమ్మదన్ అల్’వసీలత, వల్ ఫజీలత, వబ్’అథ్’హు మఖామన్ మహ్’మూదన్ అల్లదీ వ అద్’తహు” (ఓ అల్లాహ్! ఈ పరిపూర్ణ పిలుపునకు మరియు స్థాపించబడబోయే ఈ నిత్య నమాజు పిలుపునకు ఓ ప్రభువా! దయచేసి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు (తీర్పు దినమున) స్వర్గంలో ఆయనకు తప్ప మరెవరికీ లభించని అత్యున్నత స్థానమును మరియు ఆధిక్యతను ప్రసాదించు, మరియు (తీర్పు దినమున) నీవు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంకు వాగ్దానం చేసిన స్వర్గంలో శ్రేష్ఠమైన మరియు మరియు అత్యున్నతమైన స్థానానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంను పంపు) అని పలుకుతాడో తీర్పు దినమున అతనికి నా మధ్యవర్తిత్వం ఖచ్చితంగా లభిస్తుంది

జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రదియల్లాహు అన్హుమా) ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “ఎవరైతే అజాన్ (నమాజు కొరకు ఇవ్వబడే పిలుపు) విన్న తరువాత ఈ పలుకులు “అల్లాహుమ్మ, రబ్బహాదిహిద్ద’వతిత్తామ్మహ్, వస్సలాతిల్ ఖాఇమహ్,
ఆతి ముహమ్మదన్ అల్’వసీలత, వల్ ఫజీలత, వబ్’అథ్’హు మఖామన్ మహ్’మూదన్ అల్లదీ వ అద్’తహు” (ఓ అల్లాహ్! ఈ పరిపూర్ణ పిలుపునకు మరియు స్థాపించబడబోయే ఈ నిత్య నమాజు పిలుపునకు ఓ ప్రభువా! దయచేసి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు (తీర్పు దినమున) స్వర్గంలో ఆయనకు తప్ప మరెవరికీ లభించని అత్యున్నత స్థానమును మరియు ఆధిక్యతను ప్రసాదించు,
మరియు (తీర్పు దినమున) నీవు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంకు వాగ్దానం చేసిన
స్వర్గంలో శ్రేష్ఠమైన మరియు మరియు అత్యున్నతమైన స్థానానికి ఆయన సల్లల్లాహు
అలైహి వసల్లంను పంపు) అని పలుకుతాడో తీర్పు దినమున అతనికి నా మధ్యవర్తిత్వం ఖచ్చితంగా లభిస్తుంది." [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: ఎవరైతే ముఅజ్జిన్ అదాన్ పలుకుట పూర్తి అయిన తరువాత ఈ క్రింద తెలుపబడిన విధంగా పలుకుతాడో: (అల్లాహుమ్మ, రబ్బహాదిహిద్ద’వతి) - ఓ అల్లాహ్! ఈ పిలుపునకు ప్రభువా! అంటే ఇవి అల్లాహ్ను ఆరాధించడానికి

మరియు నమాజు చేయడానికి ప్రజలను పిలవడానికి ఉపయోగించే అదాన్ పదాలు. వాటి ద్వారానే నమాజు కొరకు పిలుపు ఇవ్వబడుతుంది . (అత్'త్తామ్మతి) – అత్యంత పరిపూర్ణమైన (పిలుపు); అత్యంత పరిపూర్ణమైనది అంటే , తౌహీద్ (ఏకదైవత్వం) యొక్క పిలుపు మరియు దైవిక సందేశం ; (వస్సలాతిల్ ఖాఇమహ్) మరియు స్థాపించబడబోయే ఈ నమాజు , అంటే, ఆ ఆరాధన నిరంతరం ఆచరించబడునటువంటిది, మరియు ప్రస్తుతం ప్రారంభించబడబోతున్నటువంటిది ; (ఆతి) ఓ అల్లాహ్ ! ప్రసాదించు ; (ముహమ్మదన్ అల్ వసీలత) అంటే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు స్వర్గంలో ఆయనకు తప్ప మరెవరికీ లభించని అత్యున్నత స్థానాన్ని ప్రసాదించు ; (అల్ ఫజీలత) అంటే ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంకు ఔన్నత్యాన్ని ప్రసాదించు , అంటే తీర్పు దినమున సృష్టిరాశులలో వాటన్నింటి స్థాయిల కంటే అత్యంత ఉన్నతమైన స్థాయిని ప్రసాదించు ; (వబ్'అథ్'హు) ఆయనకు ప్రసాదించు , (మఖామన్ మహ్'మూదన్) శ్రేష్ఠమైన , ప్రతిష్ఠాత్మకమైన , అత్యున్నతమైన స్థానము , అక్కడ నిలబడిన వాడు ప్రశంసించబడతాడు , అంటే అది పునరుత్థాన దినమున సిఫారసు చేసే అన్నింటి కంటే గొప్ప అవకాశం , (అల్లదీ వఅద్ 'తహు) నీవు దేనినైతే ఆయనకు ప్రసాదించుటకు వాగ్దానం చేసినావో ; దివ్య ఖుర్ 'ఆన్'లో, ఓ అల్లాహ్ నీవు పలికిన మాటల ప్రకారం { عَسَىٰٓ أَن يَبۡعَثَكَ رَبُّكَ مَقَامٗا مَّحۡمُودٗا } (...నీ ప్రభువు నిన్ను (పునరుత్థాన దినమున) ప్రశంసనీయమైన స్థానము (మఖామమ్ మ'హ్మూద్) నొసంగవచ్చు !) – ఆ ప్రశంసనీయమైన స్థానమును ఆయనకు ప్రసాదించు ." ఈ దుఆను ఎవరైతే పఠిస్తారో వారు పునరుత్థాన దినమున ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క సిఫార్సుకు అర్హులు అవుతారు .

https://www.sunnah.global/hadeeth/te/show/10635

النجاة الخيرية
ALNAJAT CHARITY
لجنة الدعوة الإلكترونية
EDC E-Da'wah Committee